నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

గురువారం 26 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 26, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12






నిర్మల్ ప్రధాన దవాఖానలో ఓపీ వద్ద బారులు తీరిన రోగులు

### ఇక వైద్యానికి ధీమా



లక్ష్మణచాంద, అక్టోబర్ 25: సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో మంచి పథకాలు పెట్టిండ్రు. ఇగ ఆరోగ్య శ్రీ పరిధిని పెంచుడైతే సూపర్. పేదోళ్లకు, ప్రజలకు చెయ్యాల్సింది ఇదే. ఇయ్యాల, రేపు దవాఖాన్లకు పోతే మస్తు పైసలైతున్నయ్. అప్పులు తెచ్చి బిల్లులు కడితే అవి తీర్చడానికి ఉన్న ఆరోగ్యం కరాబైతది. ఇల్లు అమ్ముకునుడో, ఆస్తులమ్ముడో అయ్యేది. గిప్పుడు ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 15 లక్షలకు పెంచుతమని సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో పెట్టిండు. మళ్లీ గెలిస్తే అమలు చేస్తమంటున్నడు. అసలు పేదోళ్లను పట్టించుకున్న లీడరు ఆయనొక్కలే. గిప్పుడు కూడా చెప్పిందే చేస్తరు. పేదోళ్లకు అండగా నిలుస్తడు.

**-కొమ్ముల మహిపాల్ రెడ్డి, చామన్‌పెల్లి,**

.. మధ్యపేజీలో

# ఆరోగ్య శ్రీ రూ.15 లక్షలు

## ‘కేసీఆర్ ఆరోగ్య రక్ష’ పేరిట గరిష్ఠ పరిమితిని పెంచిన సర్కారు

- అందరికీ ఆరోగ్య ధీమా కల్పించాలనేదే సీఎం కేసీఆర్ ధ్యేయం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొనడంపై హర్షాతిరేకాలు

**ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన** తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించింది. పల్లెలు, పట్టణాల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నది. జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి వైద్యుల కొరత లేకుండా చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లోని సర్కారు దవాఖానల్లో పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు అందుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు వైద్యసాయం అందిస్తున్నది. ప్రస్తుతం ఉన్న ఆరోగ్యశ్రీ బీమా గరిష్ఠ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారు. పరిమితి పెంచడంపై పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

*- ఆదిలాబాద్, అక్టోబర్ 25(నమస్తే తెలంగాణ)*



# నిత్యం నిఘా

## ఎన్నికల వేళ పోలీసుల తనిఖీలు

- పట్టుబడుతున్న మద్యం, నగదు..
- నిర్మల్ జిల్లాలో పది చెక్‌పోస్టుల ఏర్పాటు
- నిరంతరం సోదాలు చేస్తున్న పోలీసులు
- సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

IV

**అసెంబ్లీ ఎన్నికల వేళ** పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఓటర్లను కానుకలు, మందు, నగదుతో ప్రలోభ పెట్టే అవకాశం ఉండడంతో విస్తృతంగా సోదాలు చేస్తున్నారు. ఐదు అంతర్ జిల్లా, మరో ఐదు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేపడుతున్నారు. ఇప్పటివరకు రూ.15.76 లక్షల విలువ చేసే 2,764 లీటర్ల మద్యం, రూ.81.36 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 743 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఓటర్లు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడానికి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. నిర్మల్, భైంసా ప్రాంతాల్లో కవాతును కూడా నిర్వహించి ప్రజల్లో భయాన్ని తొలగిస్తున్నారు. *- నిర్మల్ అర్బన్, అక్టోబర్ 25*



నిర్మల్‌లో పారా మిలటరీ దళాలతో పోలీసుల కవాతు

# బీఆర్ఎస్ జోరు



తలమడుగు : బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రామన్న, బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్

- గులాబీమయంగా తలమడుగు
- వెయ్యి బైక్‌లతో భారీ ర్యాలీ
- నృత్యాలతో హోరెత్తించిన మహిళలు
- పలువురి చేరిక..
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రామన్న, బోథ్ అభ్యర్థి జాదవ్

.. వివరాలు 8లో

# తల్లీ.. వెళ్లిరా..

- కనులపండువగా దుర్గామాత ప్రతిమల నిమజ్జనం
- భైంసా పురవీధుల గుండా ప్రశాంతంగా శోభాయాత్ర
- మండపాల వద్ద పూజలు చేసిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి
- ఆకట్టుకున్న యువకుల నృత్యాలు, కోలాటాలు..
- ఎస్పీతోపాటు ఇద్దరు ఏఎస్పీలు, ముగ్గురు డీఎస్పీలు బందోబస్తు



భైంసా పట్టణంలోని పంజేషా చౌక్ వద్ద నిమజ్జనానికి తరలుతున్న దుర్గామాత ప్రతిమలు

..8లో